# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 04 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 08




## శ్రీదండుమైసమ్మ తల్లి దేవాలయంలో హుండీ చోరీ

**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** సూర్యాపేట నియోజక వర్గంలోని ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ గ్రామం శ్రీదండుమైసమ్మ తల్లి దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి హుండీ చోరీ జరిగింది. ఈఓ జయరామయ్య, దేవాలయ కమిటి చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం దేవాలయంలో మొత్తం 10 హుండీలు ఉండగా మెట్ల సమీపంలో ఉన్న చిన్న హుండీ చోరీకి గురైనట్లు తెలిపారు. దిమ్మెను ఏర్పాటు చేసి దానిపై హుండీ ఉంచగా గొడ్డలితో దానిని పెకిలించి దుండగులు దానిని ఎత్తుకొని దేవాలయం వెనుక భాగం నుండి వెళ్ళి కొంత తరువాయి 2లో...




# ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగు

### బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి ఎదుర్కోకుండా 8వ తరగతి నుంచే ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ.శ్రీధర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని అన్నారు. విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. ఈసందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందని అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈవిధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ ఆరో తరగతి నుంచి విద్యార్థులకు ఇంగ్లీషు మ్యాథ్స్‌పై పట్టు వచ్చేలా శిక్షణ ఇవ్వాలని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అయ్యేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. భోజనాలు కల్తీ జరగకుండా హాస్టల్ సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని తల్లిదండ్రుల మీటింగ్ తప్పక పెట్టాలని సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేయించండి. వాటికి బిల్లులు మం జూరు చేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ. సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్సి అధికారి స్వప్న, సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనకు పటిష్ట భద్రత

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** సిఎం రేవంత్‌రెడ్డి మిర్యాలగూడ పర్యటనను దృష్టిలో ఉంచుకోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీఐపీ పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలను స్వయంగా పరిశీలించి భద్రత ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటనలో భాగంగా బందోబస్తు నిర్వహణకు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, పది మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, 130 మంది ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం సుమారు 1500 మంది పోలీస్ బలగాల్ని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా పబ్లిక్ మీటింగ్ వేదికకు చేరుకునే వరకు భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రూఫ్‌టాప్ సెంట్రీలు, పెట్రోలింగ్ టీంలు, పికెటింగ్, ట్రాఫిక్ డైవర్షన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్విక్ రెస్పాన్స టీంలు, పార్కింగ్ బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టి మొత్తం ప్రాంతాన్ని తరువాయి 2లో...



## ఆలేరు మండలంలో పెద్దపులి కలకలం



శ్రీనివాసపురం గ్రామంలో పులి పాదముద్రలు గుర్తింపు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆలేరు సిఐ యాలాద్రి సూచన

2



## గెలుపు గుర్రాలకే బిఆర్ఎస్ టిక్కెట్లు

### సీట్ల ఎంపికలో అందరికి సమన్యాయం

### సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో సహకరిస్తున్న సిపిఐ, సిపిఎంలకు ధన్యవాదాలు

### మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే బిఆర్ఎస్ టిక్కెట్లు కేటాయించినట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. సీట్ల కేటాయింపులో అందరికి సమన్యాయం జరిగిందన్నారు. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో తమకు సహకరిస్తున్న సిపిఐ, సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తరువాయి 2లో



## శ్రీదండుమైసమ్మ తల్లి దేవాలయంలో హుండీ చోరీ

(మొదటి పేజీ తరువాయి)

దూరంలో ఉన్న పొలాల్లో పగులగొట్టి దానిలో కానుక లను ఎత్తుకెళ్ళినట్లు చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దేవాలయంలో హుండీ లెక్కింపు చేపడుతా మని అప్పుడు రూ. 7లక్షల 16వేల వరకు నగదు, కొంత బంగారం, వెండి వచ్చిందని ఈ లెక్కింపు గత 40 రోజుల క్రితం జరిగిందని వివరించారు. హుండీలో భక్తులు సమర్పించిన సుమారు రూ.25వేల నగదుతో పాటు కొంత బంగారం, వెండి ఉంటుందని చెప్పారు. దేవాలయంలో సిసి కెమెరాలు ఉన్నా రికార్డింగ్ కాకుండా మానిటర్‌ను ఆఫ్ చేశారని, చోరీ జరిగిన రోజున నైట్ వాచ్‌మెన్‌కు సెలవు దినమని ఆయన స్థానంలో అదే గ్రామానికి చెందిన అటెండర్ అక్కడ పడుకోవాల్సి ఉండగా ఇంటికి వెళ్ళినట్లు తెలిపారు. తెల్లవారుజామున 4 గంటలకు అతను వచ్చి చూడగా హుండీ చోరీకి గురైనట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా రూరల్ సిఐ రాజశేఖర్, ఆత్మకూర్(ఎస్) మండల ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్‌లు దేవాలయానికి వచ్చి వివరాలు సేక రించారని, సిసి కెమెరాలను పరిశీలించినట్లు స్పష్టం చేశారు. అలాగే దేవాలయంలో పనిచేసే 10 మంది ఉద్యోగుల చేతి వేలు ముద్రలను సేకరించినట్లు తెలి పారు. ఇదంతా ప్లాన్ ప్రకారం జరిగినట్లుగా తాము భావిస్తున్నామని చెప్పారు.

## గెలుపు గుర్రాలకే బిఆర్ఎస్ టిక్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. మహానగరాలకు ధీటుగా సూర్యాపేట మున్సిపాలిటిని గత పదేండ్లలో తీర్చిదిద్ది నట్లు గుర్తు చేశారు. పరిశుభ్రంగా ఉన్న పట్టణాన్ని కాంగ్రెస్ వచ్చిన రెండేళ్ళలో ఆగం చేసింద్రని విమర్శిం చారు. 2014కు ముందు తరువాత అన్న రీతిలో సూర్యాపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే సూర్యాపేటను జిల్లాగా మార్చుకున్నా మని చెప్పారు. మెడికల్ కళాశాల, కలెక్టరేట్, ఎస్పి కార్యాలయం, మహాప్రస్థానం ఇలా అనేక అభివృద్ధి ఫలాలను సూర్యాపేట ప్రజలకు అందించినట్లు చెప్పారు. అన్ని రంగాల అభివృద్ధితో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కారు గుర్తు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, వచ్చిన నిధులను వాపస్ పంపిన దుర్మార్గం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దౌర్జన్యాలకు మాత్రం డోకా లేకుండా అరాచకాలు, భూకబ్జాలు ఆ పార్టీ నాయకులవి మితి మీరుతున్నాయన్నారు. అభివృద్ధి బిఆర్ఎస్‌కు పట్టం కట్టి అరాచక కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని ఓటర్లను కోరారు. భారీ మెజార్టీతో మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి గులాబీ జెండా ఎగురడం ఖాయమ న్నారు. ఈ సమావేశంలో ఎన్నికల ఇంచార్జి ఇస్లావత్ రామచంద్రనాయక్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరు మాళ్ళ అన్నపూర్ణ, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్య నారాయణ, నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, ఎస్‌కె భాషామియా, గుర్రం సత్యనారాయణ రెడ్డి, కోడి సైదులు యాదవ్, కక్కిరేణి నాగయ్య గౌడ్, బూర బాల సైదులు గౌడ్ పాల్గొన్నారు.

# మా కరెంట్ కష్టాలు తీరాయి.. సారు..

### విద్యుత్ అధికారులు కార్యాలయాలు వదిలి రైతుల చెంతకు చేరుతున్నారు

### రైతన్నలతో ముచ్చటించిన ఎమ్మెల్సీ సత్యం



ప్రజాపక్షం/మునుగోడు: కరెంట్‌తో రైతన్నలు పడు తున్న కష్టాలు ఓ రైతుగా తానకు ఎదురైనా సమస్య లను కరెంట్‌కు పట్టిన కార్బన్‌ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఇటీవల జరిగిన శాసన మండలి సమావే శంలో దులిపారు. దీనిపై రాష్ట్ర తోపాటు ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో విద్యుత్ అధికారులు కార్యాల యలు వదిలి రైతుల చెంతకు చేరారు.వారి సమస్య లను అడిగి తెలుసుకుని ఎక్కడికి అక్కడే విద్యుత్ సమ స్యలు లేకుండా పరిష్కారానికి మార్గాలు చేపట్టారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రానికి వచ్చి న ఎమ్మెల్సీ సత్యం టీ తాగుతు సెంటర్ వద్ద చోళ్ళేడు గ్రామానికి చెందిన రైతన్నలను కలిసి ముచ్చటిం చారు. రైతన్నల కరెంటు సమస్యలపై శాసనమండ లిలో ఎమ్మెల్సీ సత్యం మాట్లాడిన మాటలను రైతులు గుర్తు చేస్తూ మీ స్పందనతోనే కరెంట్ కష్టాలు తీరా యని చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖలో లూజు లైన్ల సమస్యతోపాటు కరెంటు ట్రాన్సఫార్మర్లు రిపేరుకు వచ్చినప్పుడు స్వయంగా రైతులు 20 కిలోమీటర్ల నుంచి సొంత ఖర్చులతో వాహనాన్ని ఏర్పాటు చేసు కొని బాగు చేసుకోవడానికి వారం రోజులు పడుతుం దని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా పనిచేస్తున్నా రని సభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన మంత్రి విద్యుత్ సమస్య ఎక్కడ లేదని విద్యుత్ అధికారులు సక్రమంగా పని చేస్తున్నారని చెప్పిన దినిపై నల్లగొండ జిల్లాలో విద్యు త్ సమస్యలు లూజు లైన్లతోపాటు ట్రాన్సపార్మర్ బాగు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారో లేదో ఫోన్ ద్వారా కనుక్కోండి అంటు మంత్రికి ఘాటుగా సమాధానం ఇచ్చారు. స్పందిం చిన మంత్రి జిల్లాలో విద్యుత్ అధికారులు సక్ర మంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని ఉన్నత అధి కారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సిఎం పర్యటనకు పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి)

సెక్టార్లుగా విభజించి ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జిలుగా నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలి పారు. పబ్లిక్ మీటింగ్‌కు హాజరయ్యే ప్రజలకు, వీఐపీలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటా యించి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ప్రవేశమార్గాలు, నిష్క్రమణ మార్గాలను సక్ర మంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళి కతో ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. అనంతరం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధి కారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచనలు చేస్తూ, ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన ప్రదేశాల్లో అప్ర మత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని, సమన్వయంతో పనిచే యాలని ఆదేశించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫి క్ జామ్‌లు ఏర్పడకుండా చూడాలని, సభ పూర్తయ్యే వరకు నిరంతరంగా పటిష్ట భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. సీఎం పర్యటన విజయవంతంగా శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. వారి వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ శ్రీనివాస్, పోలీస్ అధికారులు ఉన్నారు.

## ఉపసంహరణలతో ఎన్నికల పోరుకు లైన్ క్లియర్



తుది బరిలో 37 మంది అభ్యర్థులు

ప్రజాపక్షం/నందికొండ : మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో నామినేషన్ ప్రక్రియ ముగియడంతో ఎన్ని కల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా స్పష్ట మైంది. మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీకి ఆసక్తి చూపగా, 79 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం జరిగిన ఉపసంహరణల ప్రక్రియలో 42 మంది తమ నామినేషన్లను వెనక్కి తీసుకోవడంతో తుది పోరులో 37 మంది మాత్రమే మిగిలారు. ప్రధాన రాజకీయ పార్టీల మధ్య ఈసారి గట్టి పోటీ నెలకొననుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తలో 12 మంది అభ్యర్థులతో సమాన స్థాయిలో బరిలో నిలిచాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థు లకు బీ ఫారాలు అందించారు. ఇక బీజేపీ నుంచి 9 మంది, స్వతంత్ర అభ్యర్థులు 3 మంది తమ అదృ ష్టాన్ని పరీక్షించుకోనుండగా, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఒక్క అభ్యర్థి మాత్రమే పోటీలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణల తర్వాత ఎన్నికల సమీకరణాలు స్పష్టమవడంతో ప్రధాన పార్టీల మధ్య నేరుగా త్రిము ఖ పోటీ కనిపిస్తోంది, స్థానిక సమస్యలు, అభివృద్ధి వాగ్దానాలు, ఓటర్లను ఆకట్టుకునే హామీలతో అభ్య ర్థులు గెలుపు కోసం కృషి చేస్తున్నారు. మొత్తంగా ఈసారి ఎన్నికలు హోరాహోరీగా సాగనున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## బాధితుల వద్దకే పోలీసులు

### ఎఫ్ఐఆర్ నమోదు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : రోడ్డు ప్రమాద సంఘటనపై మంగళవారం బాధితుల వద్దకే సూర్యా పేట 2వ పట్టణ పోలీసులు వెళ్ళి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నా యి. బాలెంల గ్రామానికి చెందిన దొంతరబోయిన వెంకన్న కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో ప్రయా ణిస్తుండగా సూర్యాపేట పట్టణంలోని జాతీయ రహ దారిపై కొత్త మార్కెట్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ జంక్షన్ వద్ద వారు ప్రయాణిస్తున్న ఆటోను వెనుక నుండి కారు ఢీకొట్టింది. దీంతో క్షతగాత్రు లను అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలిం చగా డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న సూర్యాపేట 2వ పట్టణ ఎస్ఐ శివతేజ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న బాధితుని ఫిర్యాదును స్వీకరించి అక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ రోడ్డు ప్రమాద ఘటనలో వెంక న్నతో సహా మరో నలుగురు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి.

## ఆలేరు మండలంలో పెద్దపులి కలకలం

ప్రజాపక్షం/ఆలేరు : యాదాద్రి జిల్లాలో గడిచిన 15 రోజులుగా పెద్ద పులి సంచరిస్తుండటం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. రాజాపేట తుర్కపల్లి మండలాల్లో పలు గ్రామాల్లో లేగ దూడలు, ఆవులు, మేక లను చంపి తినడంతో గ్రామ ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గుర వుతున్నారు. పులి దాడులతో ఆవు దూడలు మరణం చెందుతుండ టంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామ శివారులో పులి అడుగుల జాడలు కనిపించడంతో ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం పటేల్ గూడెం, కొలనుపాకతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల్లోని రైతు లకు భయాందోళన వాతావరణం నెలకొంది. గత కొన్ని రోజులుగా పులి సంచారం కారణంగా గ్రామాల్లో ప్రజలకు కంటి నిండా కునుకు లేకుండా పోయింది. రాత్రివేళ బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా రైతులు బావుల వద్దకు వెళ్లాలంటే ప్రాణభయంతో వణికిపోతున్నారు. బావుల దగ్గర కట్టే సిన ఆవులు, దూడలు మేకలను పులి దాడి చేసి చంపుతున్న ఘట నలు వరుసగా జరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పులి జాడను పట్టుకునేందుకు అటవీ శాఖ అధి కారులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ట్రాకింగ్ టీమ్లు, పులి అడుగుల పరిశీలన, అడవుల్లో నిఘా వంటి చర్యలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. పులి సంచరించిన ప్రాంతాన్ని సందర్శించిన ఆలేరు సిఐ యాలాద్రి మాట్లాడుతూ పరి సర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీకటి పూట ఒంట రిగా బయటకు వెళ్లకూడదని ముఖ్యంగా పంట పొలాలకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులతో కలిసి పులిని బంధిస్తామని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ అందజేత



### ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

### : ప్రభుత్వ విప్ అయిలయ్య

ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మున్సిపాలి టీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీఫారమ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో తప్పనిసరిగా గెలుపొందుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. నామినేషన్ దశలో ఎలా ఉత్సాహంగా బీఫారమ్లు స్వీకరించామో, అదే ఉత్సాహంతో గెలుపొందిన అనంతరం గెలుపు ధ్రువీకరణ పత్రాలను కూడా ఇదేవిధంగా స్వీకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏజాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత లఫణి శ్రీనివాస్ రెడ్డి, సాగర్ రెడ్డి, కుళ్ళ సిద్దులు, కుళ్ళ నర్సిం హులు, దూడం మధు, పర్రె రమేష్‌తో పాటుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి బాణాల



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రముఖ న్యాయవాది, 21వ వార్డు మాజీ కౌన్సిలర్ బాణాల విజయ్ కుమార్ తన అనుచరులతో కలిసి తిరిగి గులాబీ గూటికి చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల ముం దు ఆయన ఆ పార్టీని వీడి బిసి వాదంతో ఎన్నికల బరిలో నిలిచిన వట్టె జానయ్య యాదవ్‌కు మద్దతు తెలిపారు. ఆ తరువాత నుండి తటస్థంగా ఉన్న ఆయన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ లో చేరారు. కండువా కప్పి బాణాల విజయ్‌కుమార్‌ను పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మీడియా మాట్లాడుతూ తిరిగి తాను బిఆర్ఎస్‌లో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.



## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** పదవ తరగతి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిఇఓ కె అశోక్ అన్నారు. మంగళవారం మండలంలోని జడ్‌పిహెచ్‌ఎస్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సిలబస్‌ను సకాలంలో పూర్తిచేసి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మెరుగైన ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజన పనితీరును, ఉపాధ్యాయుల డైరీ, గ్రేడింగ్ రిజిష్టర్లను తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దైద పాపయ్య, రిసోర్స్ పర్సన్లు కె.కిరణ్, జి.సుదర్శన్ రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 33/11 సబ్ స్టేషన్ పనుల పరిశీలన

### ట్రాన్స్‌కో ఎస్‌సి శ్రీనివాసులు



**ప్రజాపక్షం/పాలకవీడు:** మండల పరిధిలోని ఎల్లాపురం గ్రామంలో నూతనంగా జరుగుతున్న 33/11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులను మంగళవారం ట్రాన్స్‌కో ఎస్‌సి శ్రీనివాసులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులను వేగంవంతంగా, నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్‌ను అదేశించారు. అలాగే గ్రామసర్పంచ్ పెరుమాళ్ల సురేష్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో ఎస్‌సిని మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ స్తంబాలు కూలడానికి సిద్దంగా ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త స్తంబాలు ఏర్పాటు చేసి కావాల్సిన వైరును అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకటకృష్ణయ్య, ఎడి నాగిరెడ్డి, ఎఇ పందిరి శ్రీనివాస్‌ల తో పాటు ఎఎల్‌ఎం వినయ్, గ్రామ నాయకులు శేషిరెడ్డి, సైదులు, సతీష్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా రెపరెపలాడాలి

### మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుందాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆయన నివాసంలో మున్సిపాలిటి పరిధిలో పోటీ చేయుచున్న అభ్యర్థులకు జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డితో కలిసి బిజెపి భీఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌పార్టీలపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర మున్సిపాలిటిలకు వచ్చే నిధులలో 80శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తున్నాయనే నిజాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహ ప్రభారి వేల్పుల సుధాకర్, ఆకుల బిక్షమయ్య, పట్టణ అధ్యక్షులు హరిష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఫిబ్రవరి 12న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద సమ్మెకు సంబంధించిన పోస్టర్లను కార్మికులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, దళారీ పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు సేవచేసే సంస్థగా మారిపోయిందని విమర్శించారు. కార్మికుల శ్రమశక్తిని దోపిడి చేయడమే కాకుండా అదనపు శ్రమ శక్తిని కూడా కార్పోరేట్ వర్గాలకు దోచిపెట్టే విధంగా చట్టాలను తయారు చేస్తుందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేంత వరకు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించేటందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర అఖిల్ కుమార్, పుప్పాల అంజయ్య, సోమయ్య, రాజు, వీరయ్య, లక్ష్మి, రాధ, రాములు, శేషగిరి పాల్గొన్నారు.



# మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అర్వపల్లి :** ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన మిషన్ 10వ తరగతి పోస్టర్‌ను అర్వపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయమని సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ బండెల భరత్ కుమార్ అన్నారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సహమన్నారు. మొదటి స్థానం పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండవ స్థానానికి రూ.3లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2లక్షలు, 119అసెంబ్లీ ప్రతి నియోజక వర్గ టాపర్‌కు రూ.1లక్ష చొప్పున, 612 మండలాల్లో టాపర్లకు రూ.10వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ కుంభం సురేందర్, విజిట్ మేనేజర్ చీమ యుగేందర్, సెల్స్ అధికారి గోళ్ళ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృషి సఖీలకు ప్రకృతి వ్యవసాయంపై ఐదు రోజుల శిక్షణ

### జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** జిల్లాలోని 15 క్లస్టర్లలో (15 మండలాలు)నుండి కృషి సఖీలను స్వయం సహాయక సంఘాల 30 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. 125మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించే విధంగా తీర్చదిద్దబడతారని తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త, సీనియర్ సైంటిస్టులు నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ పార్మింగ్ ప్రాజెక్టులో భాగంగా కృషి సఖీలకు ప్రకృతి వ్యవసాయంపై ఐదురోజుల పాటు శిక్షణకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతుల విజయగాథలను డాక్యుమెంట్ చేయడం, ప్రకృతి వ్యవసాయ నమూన ప్రదర్శనలు నిర్వహించడం, నూతన పరిజ్ఞానాన్ని రైతులు అందించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తారని వివరించారు. కెవికె సీనియర్ సైంటిస్టు అండ్ హెడ్ ఇన్‌ఛార్జి డి.నరేష్ మాట్లాడుతూ ప్రస్తుతం అధికంగా వాడుతున్న రసాయన ఎరువులు, పురుగుమందుల కారణంగా నేల గుల్లబారీపోవడం, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం, సూక్ష్మ జీవుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యలు పెరుగుతాయని తెలిపారు. అందువల్ల రైతులు ప్ర కృతి వ్యవసాయ పద్దతులను అవలంభించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిడి ఎటిఎంఎ జి.నివేదిత, వ్యవసాయ అధికారులు కె.మల్లారెడ్డి, భువనేశ్వరి, కెవికె శాస్త్రవేత్తలు కిరణ్, కృషి సఖీలు పాల్గొన్నారు.

# కోదాడలోని 31 వార్డులో కౌన్సిలర్‌గా ఎర్నేని కుసుమబాబు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న పోటీలలో 31వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ పోటీ చేయుచున్న ఏర్నేని కుసుమబాబు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మంగళవారం ఉపసంహరణలో భాగంగా పోటీలో ఉన్న వారు నామినేషన్ విత్‌డ్రా చేసుకోవడంతో కుసుమబాబుకు పోటీ లేకుండా ఏకగ్రవమైంది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఏకగ్రీవంకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలకు, పోటీ నుండి ఉపసంహరించుకున్న అభ్యర్థులకు స్థానిక నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. ఏకగ్రవంగా ఎన్నికైన కుసుమబాబులకు స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.



# వర్తక సంఘ జెఏసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల వర్తక సంఘం జెఏసి ఆధ్వర్యంలో వర్తక సంఘ నాయకులు మంగళవారం వలిగొండ తహసిల్దార్ జి.దశరథ, మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్, సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డిలకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘ మండల అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు లాభార్జనే ధ్యేయంగా నాసిరకం వస్తువులను తీసుకువచ్చి వ్యాపార సముదాయాలకు అధిక అద్దెలు చెల్లించడం వల్ల స్థానికులకు వ్యాపారం చేయడానికి అద్దె భవనాలు లేక అప్పుల పాలవుతున్నారని, కావున ఇతర రాష్ట్రాల వారిని కట్టడి చేసి స్థానిక వ్యాపారులకు చేయూతనివ్వాలని కోరారు. ఇతర రాష్ట్రాల వారు స్థానికంగా వ్యాపారం చేయకుండా అధికారులు కట్టడి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు బాలా చారి, బీసీ సంఘంమండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, గంజి వెంకటేశం,గజ్జల అమరేందర్, లెనిన్, నామాల జగన్, గంజి ఉపేందర్, అప్పిశెట్టి సంతోష్, బడుగు లింగస్వామి, తదితర వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.







## గ్రామంలో మంచినీటి పైపులైన్‌కు మరమ్మతులు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామంలో మంచినీటి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టినట్లు సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మంచినీటి పైపులు పగిలిపోవడంతో స్పందించిన సర్పంచ్ వాటి స్థానంలో కొత్తపైపులను ఏర్పాటు చేసి గ్రామస్తులకు మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌గా శ్రవణ్ కుమార్




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** హైదరాబాద్ కమిషనర్ ఆదేశాల ప్రకారం తుర్కపల్లి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోని పర్యవేక్షకుల స్థానంలో నూతన సూపరింటెండెంట్‌గా యం.శ్రవణ్ కుమార్ బదిలీపై వచ్చి, మంగళవారం విధుల్లో చేరి భాద్యతలు స్వీకరించినట్లు యంపిడిఓ లెంకల గీతారెడ్డి తెలిపారు.

## అభ్యర్థులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ఆలేరు :** రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వైఎస్‌ఎన్ గార్డెన్స్ ఎన్నికల నియమావళి మరియు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించి పోటీ చేయు అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులందరూ మరియు మీయొక్క ఏజెంట్లు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో సహా తప్పక హాజరై అవగాహనా సదస్సులో పాల్గొనగలరని తెలిపారు.

# తక్షణమే ఒబిసి కాలమ్‌ను చేర్చాలి

## లింగంగౌడ్



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** కేంద్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ సవరించి ఒబిసి కా లమ్‌ను సవరించాలని బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో గెజిట్ నోటిఫికేషన్ పత్రాన్ని ఆయన చించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కులగణన కోసం జనవరి 22, 2006న కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనిలో 12వ ప్రశ్నలో మీరు ఎస్సి, ఎస్టి, ఇతరులు అని అడిగారని కాని ఆ కాలమ్‌లో ఒబిసి అని ప్రత్యేకంగా చేర్చలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. ఒబిసి ప్రధానిగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరగం లేదని అన్నారు. ఒబిసిల కాలాన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70కోట్ల మంది ఒబిసిలు తమ అస్తిత్వాన్ని కోల్పోతారని అన్నారు. ఒబిసిల కులగణన చేపట్టకుండా ఒబిసిల లెక్కలు తెరవకుండా ఒబిసిలకు న్యాయమైన వాటా దక్కదన్నారు. కులగణన జరిగితేనే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ప్రణీత్, హనుమంతు, రోహిత్, సిద్ధు, షంషు, సైదులు, సతీష్, వెంకన్నయాదవ్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి : మాజీ ఎంపి, ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** తమ ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ పట్టణానికి చేసిన అభివృద్ధిని చూసి తమ పార్టీ అభ్యర్థులకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అభ్యర్థులకు బిఫారాలు అందచేసిన అనంతరం మాట్లాడారు. పార్టీల ప్రలోభాలకు లొంగకుండా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధికి పాటుపడే వారికే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్ధ, నారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, హాతీరాంనాయక్, భిక్షంగౌడ్ పాల్గొన్నారు.





# డివిజన్ స్థాయికి ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

## అభినందించిన ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/చిట్యాల :** సిఎం కప్ క్రీడల్లో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టణ స్థాయిలో జరిగిన క్రీడల్లో ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చక్కని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. కబడ్డీ క్రీడలో విద్యార్థులు సుమయ్య, పి సాక్షర, హాసిని, పి అక్షర, సిహెచ్ అక్షర, జోహా, పి ఝాన్సీలు, వాలీబాల్‌లో ఆసిఫ్, రెహన్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మంగళవారం విద్యార్థులను అభినందించి పై విభాగాలలో క్రీడా చక్కని క్రీడా ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, పిఈటి లింగస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నందిని అవార్డ్స్ పద్య, సాంఘీక నాటికల జాబితా

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ద్వారా నిర్వహించే 202526 నందిని అవార్డ్స్ పద్య, సాంఘీక నాటిక పోటీలకు ఎంపిక కాబడిన జాబితాను మంగళవారం మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పరిమితి రామావతారం, పులి కృష్ణమూర్తిలు విడుదల చేశారు. తుది పోటీలకు ఎంపిక కాబడిన 8 పద్యనాటకాలు, 12 సాంఘీక నాటికలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు మార్చి 7 నుంచి 15 వరకు మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నందున ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పుల్లభట్ల లక్ష్మీనారాయణశర్మ, పయ్యావుల శ్రీనివాస్‌రావులు ఉన్నారు.



# రీ – సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## ఆర్డిఒ శ్రీనివాసులు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రీ సర్వేతో రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆర్డిఒ శ్రీనివాసులు అన్నారు. ఆర్ఓఆర్ యాక్టు (భూభారతి)2024 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ఫైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం మండలంలోని గానుగబండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ రీ సర్వేతో భూ రికార్డుల శుద్ధి జరిగి రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయని అన్నారు. రీ సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా దశల వారిగా అమలు చేస్తామని వెల్లడించారు. ముందుగా గ్రామ సరిహద్దులు నిర్ణయించి అనంతరం ప్రభుత్వ భూముల సర్వే, ఆ తర్వాత రైతుల పట్టా భూముల సర్వే చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో గానుగబండ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య, కొండయ్యగూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి, సర్వే డివిజనల్ ఇన్స్‌పెక్టర్ వంశీ, తహసిల్దార్ స్రవంతి, మండల సర్వేయర్ భాస్కర్, మండల గిర్దవర్ ప్రవీణ్; రాంబాబు, కృష్ణవేణి, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీకి సంజయ్‌దాస్ రాంరాం

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్ ఆ పార్టీకి రాం రాం చెప్పేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు రాజీనామా చేసి సంజయ్ దాస్ బిజెపి షాక్ ఇచ్చారు. ఆయన 10వ వార్డుకు పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఈ రోజు నామినేషన్ ఉపసంహరించుకున్న అనంతరం తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సంజయ్‌దాస్ ప్రకటించారు.

# నేడు సిఎం కప్ నియోజకవర్గ క్రీడలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పట్టగ్రామీ ణ క్రీడాపోటీలు ఈనెల 4, 5 తేదీల్లో నకిరేకల్ పట్టణంలోనిమినీస్టేడియంలో నిర్వహి ంచనున్నట్లు మండల పరిషత్ అధికారి వెం కటేశ్వరరావు తెలిపారు. ఫిబ్రవరి 4న పురుషులు, బాలురకు, ఫిబ్రవరి 5న మహిళలు, బాలికలకు కబడ్డీ, బాడ్మింటన్, అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయని, పాల్గొనే క్రీడాకారులు సంబంధిత తేదీల్లో రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ




**ప్రజాపక్షం/నకిరేకల్:** మండలంలోని మం గళపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో 40మంది విద్యార్థుల కు ఉచితంగా బ్యాగులు అందజేశారు. కా ర్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆనంద్‌బా బు, మురళి, విజయనిర్మల పాల్గొన్నారు.

# 8న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈనెల 8న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆసంఘం డివిజన్ కార్యదర్శి ము స్కు రవీందర్ మంగళవారం తెలిపారు. విద్యార్థుల్లోదాగివున్నసృజనాత్మకతను వెలి కి తీసి పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ పరీక్ష లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో పరీక్ష కేంద్రాలు ఉంటాయని ఆయన తెలిపారు.పదోతరగతివిద్యార్థులందరికీ అవకాశం ఉందని, ఉత్త మ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.

# ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్న హన్యానాయక్




**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ప్రజాసేవకు జీవితం అంకితం చేసిన మానవతావాది, సంఘసంస్కర్త ధీరావత్ హన్యానాయక్ శ్రీలంక ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన కార్యక్రమంలో న్యూఢిల్లీ ప్రతినిధులు శ్రీలంక ఎక్స్‌లెన్స్ 11వ బిజినెస్ సమ్మిట్ అవార్డును అందచేశారు. గత 25 సంవత్సరాల నుంచి అనాధ పిల్లలకు విద్యా, వైద్యం, ఆలనపాలన, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నిస్వార్థమైన సేవలు అందిస్తూ వారి హృదయాల్లో హన్యానాయక్ చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన వివిధ దేశాలు అనేక అవార్డులు అందచేశాయి. అవార్డు అందుకున్న హన్యానాయక్‌ను పట్టణ ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో శ్రీలంక పార్లమెంట్‌సభ్యులు, అంతర్జాతీయ న్యాయవాదులు, సినీ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల పోటీకి బీ ఫారాలను దాఖలు చేసిన అభ్యర్థులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో 13 వార్డులకు గాను ఉపసంహరణకు చివరి రోజు మంగళవారం వార్డుల వారిగా 1 నుండి 13 వరకు వివిధ పార్టీల అధినాయకత్వం ద్వారా రిటర్నింగ్ అధికారులకు బి ఫారాలు అందజేసిన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నుండి గుండ్ల నవనీత వేణు, కొండమడుగు ఎల్ల స్వామి, రావుల జంగయ్య, నల్ల నాగేశ్వర్, బాత్క శంకర్, గంజి జయమ్మ గణేష్, మంగళపల్లి లావణ్య రమేష్, దేవరాయ కుమార్, భోగ భానుమతి విష్ణు, కొయ్యడ రజిని శ్రీనివాస్, కుడికాల రామనర్సింహ, తడక వెంకటేశ్వర్లు, సూరేపల్లి రాధిక రమేష్‌లు బిఆర్ఎస్ పార్టీ నుండి సన్న అనిత నరసింహ, కొండమడుగు రవి, ఏనుగు జంగారెడ్డి, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి, కర్నాటి వరలక్ష్మి నరసింహ, రాపోలు కావ్య వేణు, దేవరాయ శివలింగం, జల్ది అంజమ్మ నరసింహ, చేరాల లహరి కిరణ్, కుడికాల బలరాం, గుండు మధు, చింతకింది శ్వేత కిరణ్ లు. బిజెపి పార్టీ నుండి శ్రీరామ మంజుల 1, లింగస్వామి కొండమడుగు ఉప్పలయ్య 2, చెరుకు వెంకటేశం 4, బడుగు శ్రీకాంత్ 5, దోర్నాల సంగీత సత్యనారాయణ6, సీత మానస మణికంఠ7, వల్లందాస్ మాధవి మహేందర్ 9, తంగేళ్ళ ఆండాలు నరసింహ 10, కొంగరి బాల నరసింహ 11, ఇడెం సాయి కృష్ణ 12, చెరుకు నికిత 13, కాగా 19 విత్ డ్రా చేసుకోగా 40 మంది పోటీలో నిలిచారు. కాంగ్రెస్ 13, బిఆర్ఎస్13, బిజెపి 11, సిపిఎం1 (4వార్డు) ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా 9వ వార్డులో జింకల లావణ్య యాదగిరి, ఆరో వార్డులో కొంక లావణ్య, లక్ష్మీనారాయణ బరిలోకి దిగుతున్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు రూ.50 వేల విరాళం



**ప్రజాపక్షం/వలిగొండ :** వెల్వర్తి చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వెల్వర్తి గ్రామంలో నెలకొల్పిన చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు తన వంతు రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వెల్వర్తి శివాజీ యువజన సంఘం సభ్యులు ఎలిమినేటి జంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు పల్సం రాజు గౌడ్, యూత్ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**ఆర్థిక సహాయం అందజేసిన ఏజెఆర్**

పహిల్మాన్ పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య మరణించారు. వారి కుటుంబ సభ్యులకి ఏజెఆర్ ఫౌండేషన్ జంగారెడ్డి సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.



## గౌడ సంఘం నిర్మాణ పనులు పూర్తిచేయండి : ఎమ్మెల్యే

**ప్రజా పక్షం/నకిరేకల్ :** గౌడ సంఘం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు.మంగళవారం నకిరేకల్ పట్టణంలో నిర్మిస్తున్న గౌడ సంఘం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. గౌడ సంఘం భవనం ద్వారా సంఘం సభ్యులకు మరిన్ని సౌకర్యాలు కలిగే విధంగా చూడాలని సూచించారు. ఆయన వెంట నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్, మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చెవుగోని వెంకన్న, కార్యదర్శి మల్లె బోయిన దశరథ, కోశాధికారి చేగోని నాగయ్య, డైరెక్టర్లు తండు వెంకన్న, కొండ శ్రీను,బొప్పని సైదులు, కొండ యాదమ్మ, నాయకులు భూపతి సత్యనారాయణ పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు



**ప్రజాపక్షం/మునుగోడు :** రైతులు సేంద్రియ ఎరువులు వాడడం వలన అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో వరి, మిర్చి, టమాట, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందులను తక్కువ మోతాదులో వాడుతూ కొంత పశువుల ఎరువును పంటల్లో వాడుకోవడం వలన పంటల నాణ్యత పెరుగుతుందని,తను పండించిన టమాటాలకు సేంద్రియ పద్ధతి వల్ల రుచి పెరిగి వినియోగదారుల నుండి ఎక్కువ ధర లభిస్తుందని తెలిపారు. ఇకనుండి సేంద్రియ వ్యవసాయం చేస్తానన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం వలన ఖర్చు తగ్గడమే కాకుండా, పంటల నాణ్యత పెరుగుతుందని, భూమి, నీరు, వాయు కాలుష్యం తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, జ్యోతి, ఖమ్మంపాటి కుమార్, వరంగంటి అంజయ్య, వరంగంటి వెంకటయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారంలు అందజేత



**ప్రజాపక్షం/దేవరకొండ:** పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మంగళవారం సమావేశం నిర్వహించి మున్సిపాలిటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులకు బీఫారంలను బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరు కలిసి పనిచేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు.

**వార్డుల వారిగా వార్డు సభ్యులు..** 2.పోట్ట మురళి, 3.అంకూరి వాణి అమర్‌నాథ్, 4.మహ్మద్ ఫజల్, 5.జక్కుల రాజేశ్వరి, 6.ముదిగొండ హరిదాస్, 7.ఫెరోజ్, 8.నేనావత్ నగేష్, 9.ముత్యాల చంద్రకళ, 10.పంగనూరి సరిత, 11.వాజిద్ పాషా, 12.కేతావత్ సరోజ, 13.పులిజాల భవాని, 14. సల్మా బేగం, 15.జికారియా బేగం, 16.కేతావత్ రూప్ల, 17.పొట్ట మధు, 18.వీరమోని అంజిగౌడ్, 19.ఖాదర్‌బాబా, 20.నిర్మల కార్యక్రమంలోపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు



**ప్రజాపక్షం/నల్లగొండ :** ఈనెల 11న జరగనున్న నల్లగొండ కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికలో 48డివిజన్ లలో కాంగ్రెస్ అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ చీప్ అడ్వైజర్ సిహెచ్ గురువయ్య తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం.నందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్‌ల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించుకునేందుకు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. సంఘం డిపో కమిటీ సమావేశం ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించెందుకు జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని తెపారు. ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ఎస్ఆర్‌బిఎస్ లైఫ్ సర్టిఫికెట్ ఫ్రీగా చేసి పంపాలని అదేవిధంగా సంఘ సభ్యులు చనిపోయిన సందర్భంలో ఆ కుటుంబానికి 3వేల రూపాయలు అందించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. సంఘ కార్యదర్శి, కోశాధికారి పేరున జాతీయ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి మాస్ మీటింగ్స్ జరపాలని, డిపో కమిటీ కాల పరిమితిని రెండు సంవత్సరాలు మాత్రమే ఉండాలని ఈ జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ నుంచి రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రిటైర్డ్ కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

డిపో అధ్యక్షునిగా బాసాని వెంకటయ్య, కార్యదర్శిగా అద్దంకి దశరథ, కోశాధికారిగా దాసోజు శంకరాచారిల తోపాటు 26 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భూ సర్వేపై అధికారులకు అవగాహన కల్పించిన తహసీల్దార్



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి రెవెన్యూ గ్రామ పంచాయతీ, పాత కంబాలపల్లి గ్రామంలో మంగళవారం ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఏడ్పుల రమాదేవి గోవింద్ ఆధ్వర్యంలో అధికారులు భూ సర్వేను నిర్వహించారు. ఇప్పటికే మండలంలోని బొల్లారంపట్టి, అచ్చంపేట పట్టిలో భూ సర్వే ముగిసిందని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా భూసర్వేను నిర్వహించి తహశీల్దార్ శ్రీధర్‌బాబుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డును కూడా ప్రకటించారు. మండలంలో రెవెన్యూ అధికారులను గుర్తించినందుకు బాధ్యత పెరిగిందని, రైతులకు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని తహశీల్దార్ అధికారులకు సూచించారు. కంబాలపల్లి గ్రామ రెవెన్యూ నిజమైన రైతులందరికి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు చేస్తామని డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలని సూచించారు. సర్వే నెంబర్ 50లో ముత్యాలమ్మ బాయి, నాగుర్లమూల, చింతకురవ హద్దులలో మంగళవారం సర్వే నిర్వహించారు. రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించి సర్వే నిర్వహించుకోవాలన్నారు. కంబాలపల్లి రెవెన్యూ పరిధిలో సమయం కంటే ముందే సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. చందంపేట మండలానికి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రైతులకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ పెండింగ్లో ఉన్న భూములను నిజమైన రైతులకు ఇవ్వడమే బాధ్యతగా పనులు చేస్తున్నామన్నారు. రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని, మరింత ఉత్సహంతో ముందుకు వెళ్ళాలని ఆయన అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో లేని అధికారులు

సిపిఐ సిలివేరు దుర్గయ్య



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించకుండా, ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కొరకు అధికారులను కలుద్దామని కార్యాలయాలం వద్దకు వస్తే అధికారులు సమయానికి రావడం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ఆరోపించారు. తుర్కపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం సమయాల్లో ఏ అధికారి కూడా తమ కుర్చీల్లో కనబడడం లేదని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తూతూ మంత్రంగా గంటా, రెండు గంటలు ఉంటూ మిగతా సమయాల్లో గ్రామంలో గాని, ప్రజలకు గాని అందుబాటులో ఉండటం లేదన్నారు. సమస్యల గురించి ప్రస్తావిస్తే తాము ఆయా గ్రామాల్లో ఫీల్డ్‌లో ఉన్నామని దాటవేస్తున్నారని, సమయానికి వస్తున్నామని చెప్తున్నారే కానీ వాస్తవికంగా ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో గాని ఒక గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. ఎంపీడీఓతో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉండడం లేదని అడగడంతో వాళ్లు గ్రామాల్లోనే ఫీల్డ్ మీదనే ఉన్నారని చెప్తున్నారని, కానీ వారు మాత్రం అందుబాటులో ఉండడం లేదన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న టాయిలెట్స్ సౌకర్యాలు సరిగలేవని వాటిని పరిష్కరించాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు పాటుపడాలని కోరారు.

## ఆలేరు మున్సిపల్ పోరులో 40 మంది అభ్యర్థులు ఖరారు



**ప్రజాపక్షం/ఆలేరు :** రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల నుండి ఐదుగురు అభ్యర్థులు వారి నామినేషన్లు ఉపసంహరించుకోవటం జరిగింది. 2వ వార్డు నుండి మోతే వెంకటమ్మ, మరియు పర్రె లక్ష్మి , మూడో వార్డు నుండి సిపిఎం నుండి మోరిగాడి రమేష్, 6వ వార్డు నుండి రాయపురం భాస్కర్, 9వ వార్డు నుండి సుక్క చంద్రయ్య, కొనపురం నాగరాజు, వారి యొక్క అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడం జరిగింది. ఈరోజు వరకు 40 అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ కృష్ణా రెడ్డి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ ఆఫీసర్లు వి.ఆంజనేయులు, ఎం.సత్యాంజనేయ ప్రసాద్, పి.అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఏం.తిరుపతి రెడ్డి, కే.ఉమా శంకర్, ఎస్.సత్తిరెడ్డి, సిహెచ్. ఉదయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ బి.జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల 33 /11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వస్తాకొండూరు, బండకొత్తపల్లి, పెద్దపడిశాల, తుర్కలషాపూర్, వంగాల గ్రామాలలో బుధవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పవర్ ట్రాన్స్ ఫార్మర్ మార్చడం జరుగుతున్న నేపథ్యంలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని ఏఈ అంబాల నర్సింహులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మర్రిగూడ :** రాజపేట గ్రామ పంచాయతీలో నిరుపేద లాలయ్య మృతి చెందారు. ఆయన దశదినకర్మకు అవసరల నిమితం కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మారగోని సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. అని వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## రూ.15 లక్షల పాలసీ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన షేక్ జులేకాబికి పోస్టల్ డిపార్ట్మెంట్ సూర్యాపేట డివిజన్ ఎస్పి సంతోష్ రూ.15లక్షల ఇన్సూరెన్స్ పాలసీ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో నీవా భూపాను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఎవరికైనా ప్రమాదం జరిగితే నీవా భూఫా వారి ఆక్సిడెంట్ పాలసీ ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ రాజేష్ వేములపల్లి సర్పంచ్ సందీప్ కుమార్, శెట్టిపాలెం సర్పంచ్ పెద్దపంగ సైదులు, ఉపసర్పంచి కంచర్ల సురేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఎంపి మతిన్ పుట్టల రవి వరుణ్, పుట్టల రేవంత్ కుమార్, పెదపంగ ప్రసన్న కుమార్ సురేష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఈ నెలలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ గెలిచి గులాబీ జెండా రెపరెపలాడాలని కోఆర్డినేటర్స్ నంద్యాల దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ తుంగ బాలు కోరారు. మంగళవారం వారు భువనగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున 13 వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిపి మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ఎంపిపి పాక వెంకటేష్ యాదవులతో కలిసి బీ ఫామ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోచంపల్లి మున్సిపాలిటిపై గులాబీ జెండాను ఎగురవేసేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సీత వెంకటేశ్, టౌన్ కార్యదర్శి సీత శ్రవణ్ కుమార్, మాజీ యూత్ అధ్యక్షులు వేముల సుమన్ గౌడ్, చింతకింది కిరణ్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఆర్డీవో శ్రీనివాసులు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రీ సర్వేతో రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆర్‌ఓఆర్ యాక్టు (భూభారతి)2024 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ఫైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం మండలంలోని గానుగబండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ రీ సర్వేతో భూ రికార్డుల శుద్ధి జరిగి రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయని అన్నారు. రీ సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా దశల వారిగా అమలు చేస్తామని వెల్లడించారు. ముందుగా గ్రామ సరిహద్దులు నిర్ణయించి అనంతరం ప్రభుత్వ భూముల సర్వే, ఆ తర్వాత రైతుల పట్టా భూముల సర్వే చేపడతామని వివరించారు. రైతులు సహకరించి రి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గానుగబండ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య, కొండయ్యగూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి, సర్వే డివిజనల్ ఇన్స్పెక్టర్ వంశీ, తహసిల్దార్ స్రవంతి, మండల సర్వేయర్ భాస్కర్, మండల గిర్దావర్ ప్రవీణ్; రాంబాబు, కృష్ణవేణి, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా కోసం ప్రణాళిక

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామపంచాయతీలో మంచినీటి సరఫరా ప్రణాళిక రూపొందించడం కొరకు గ్రామానికి వచ్చిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనంత రెడ్డితో ఓవర్ హెడ్ ట్యాంకులను చూపించి గ్రామ నీటి సమస్యపై వివరించడం జరిగిందని, వచ్చే వేసవిలో మంచినీటి సమస్యలపై ముందస్తుగా ప్రణాళికను చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ తెలిపారు. ఉపసర్పంచ్ జిట్టబాలకృష్ణ యాదవ్, వార్డు సభ్యులు గుంటి రాజు, కారోబార్ ఎరుకల స్వామిగౌడ్ పాల్గొన్నారు.

## వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫారంల అందజేత

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీలోని వార్డు అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బండ నరేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి బీఫాంలను అందజేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీలోని 35 వార్డులకు సిపిఐ పార్టీకి 10వ వార్డు మరియు సిపిఎం పార్టీకి 6వ వార్డును మిత్రపక్షాలుకు చెరొక వార్డును కేటాయిస్తూ మిత్రపక్ష నాయకులు సిపిఐ జిల్లా అధ్యక్షులు యానాల దామోదర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి అనురాధలతో కలిసి అభ్యర్థులకు బీఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిపాలన చేతకాని కాంగ్రెస్ పార్టీకి తొందరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక మున్సిపాలిటీలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అలాగే భువనగిరి మున్సిపాలిటీలోని 35 వార్డులకు గాను అధిక వార్డులలో విజయం సాధించి భువనగిరి గడ్డపైన మిత్రపక్షాల జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు బొలగాని సత్యనారాయణ, చేడ చంద్రయ్య, టౌన్ కార్యదర్శి రమేష్, సిపిఎం కార్యదర్శి మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దోషులను కాపాడితే అడ్రస్ గల్లంతే

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**ప్రజాపక్షం/మోతె:** కర్ల రాజేష్ మృతికి కారణమైన దోషులను కాపాడితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల రెండు నియోజక వర్గాల అడ్రస్ గల్లంతు కాక తప్పదని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ అమాయకుడైన రాజేష్ ఎలాంటి తప్పు చేయకుండా అక్రమ నిర్బంధం చేసి కేసులు నమోదు చేసి పోలీసులు చిత్ర హింసలకు గురిచేసి లాకప్‌డెత్‌కి కారణమైన ఎస్ఐ సురేష్ రెడ్డిని కాపాడడం వెనుక ఉన్న వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్నారు. రాజేష్ చనిపోయి సుమారు మూడు నెలలు కావస్తున్నా ఎందుకు నోరు మెదపడంలేదని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా ఫిర్యాదు చేయకుండా అక్రమ నిర్బంధంతో రాజేష్ మృతికి పోలీసులు బాధ్యత వహించాల్సి వస్తుందని చాలా జాగ్రత్తగా పోస్టు మార్టం రిపోర్ట్‌ను సైతం తమకు అనుకూలంగా మలుచుకునే విధంగా కేసును తప్పుదోవ పట్టించే విధంగా తంతు కొనసాగించారని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పును ఒప్పుకొని రీపోస్టు మార్టం చేయించాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతి ఏ రాజకీయ పార్టీలకు పట్టడం లేదని కేవలం మాదిగల ఓట్లు మాత్రమే కావలి, మాదిగలు జెండాలు పట్టాలి జై కొట్టాలా అని ప్రశ్నించారు. జాతి కోసం ఎక్కడి దాకా నైనా కొట్లడతామని ఆత్మగౌరవం తాకట్టు పెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టిపెల్లి సైదులు, శంకర్ నాయక్, శీలం సైదులు, పల్లెల లక్ష్మణ్, రామాంజి, విజయ్, సునీల్, దోసపాటి అనురాధ పాల్గొన్నారు.

## అభ్యర్థులను అధికారికంగా ప్రకటించిన బిఆర్ఎస్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 48వార్డుల నుండి పోటీచేయనున్న తమ అభ్యర్థులను మంగళవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రకటించారు. దీనికి సంబంధించిన వివరాలు వార్డుల వారీగా ఇలా ఉన్నాయి. 1వ వార్డు నుండి రత్నావత్ మౌనిక, 2వ వార్డు కుర్ర నర్సయ్య, 3వ వార్డు పడిదల సైదులు, 4వ వార్డు భూక్య జ్యోతి, 5వ వార్డు ధరావత్ విజయ, 6వ వార్డు కట్కూరి కార్తీక్ రెడ్డి, 7వ వార్డు ఈద ప్రవీణ్, 8వ వార్డు పోతురాజు ఇందుశ్రీ, 9వ వార్డు గుండగాని జానకమ్మ, 10వ వార్డు మన్నెం సదాశివ రెడ్డి, 11వ వార్డు ఎల్గూరి ఇందిర, 12వ వార్డు రాపర్తి మహేష్, 13వ వార్డు బానోతు పార్వతి, 14వ వార్డు గాలి సాయికిరణ్, 15వ వార్డు మద్దికుంట్ల సంధ్య, 16వ వార్డు రంగినేని ఉపేందర్ రావు, 17వ వార్డు నరెడ్ల జ్యోత్స్న, 18వ వార్డు వాంకుడోతు సక్రునాయక్, 19వ వార్డు మడిపల్లి విక్రమ్, 20వ వార్డు చెరుకు శైలజ, 21వ వార్డు కాసర్ల ఉమారాణి, 22వ వార్డు మోత్కూరి దుర్గమ్మ, 23వ వార్డు వల్దాస్ స్పందన, 24వ వార్డు బత్తుల జానకిరాములు, 25వ వార్డు ఆకుల కవిత, 26వ వార్డు నిమ్మల స్రవంతి, 27వ వార్డు చిరువెల్ల లక్ష్మీ కాంతమ్మ, 28వ వార్డు వల్దాసు జానీబాబు, 29వ వార్డు బూర సుష్మారాణి, 30వ వార్డు మేక భారతి, 31వ వార్డు కొండపల్లి సాగర్ రెడ్డి, 32వ వార్డు రత్నావత్ సైదులు, 33వ వార్డు మీలా వంశీ, 34వ వార్డు తహీర్ బిన్ మన్సూర్, 35వ వార్డు ఆదిముళ్ళ విజయశ్రీ, 36వ వార్డు రాచకొండ దేవిక, 37వ వార్డు అనంతుల దుర్గాప్రసాద్, 38వ వార్డు పుట్ట కిషోర్ కుమార్, 39వ వార్డు దంతాల సాయిప్రియ, 40వ వార్డు ఎస్‌కె తాహెర్ పాషా, 41వ వార్డు ఢిల్లీ పావని, 42వ వార్డు అంగిరేకుల నాగార్జున, 43వ వార్డు బత్తుల ఝాన్సీలక్ష్మి, 44వ వార్డు బిక్కుమళ్ళ మంజుల, 45వ వార్డు గందూరి పావని, 46వ వార్డు ఆంగోతు సంధ్య, 47వ వార్డు ఖమ్మంపాటి రేణుబాబు, 48వ వార్డు ఎస్‌కె యాకూబ్ పాషాలు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లాలి

### బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాంలు అందజేత



**ప్రజాపక్షం/హాలియా:** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బి ఫామ్‌లు పొందిన అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తమ పార్టీ తరఫున బరిలో నిలిచే అభ్యర్థులకు పార్టీ బిఫాంలను అందజేశారు.వార్డుల వారీగా బిఆర్ఎస్ నుంచి బరిలో నిలిచే అభ్యర్థులు వేరే. 1వ వార్డు నుంచి మేలుజు శ్రీనివాస చారి, 2వ వార్డ్ నుంచి కారంపూడి కవిత, మూడో వార్డు నుంచి వర్ర వెంకటరెడ్డి, నాలుగవ వార్డు నుంచి కడమంచి ప్రమీల, ఐదవ వార్డ్ నుంచి కామిరెడ్డి జయమ్మ, ఆరవ వార్డు నుంచి అన్నెపాక శ్రీనివాస్, ఏడవ వార్డు నుంచి చిట్టిపోలు శ్రీనివాస్, ఎనిమిదవ వార్డు నుంచి పిల్లి గోవిందమ్మ, తొమ్మిదవ వార్డు నుంచి నల్గొండ సుధాకర్, 11వ వార్డు నుంచి దేపావత్ కృష్ణా నాయక్,12వ వార్డు నుంచి పెరుమాళ్ళ పెద్దమ్మలకు బి ఫాములు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, పార్టీ పరిశీలకుడు తిప్పని విజయసింహారెడ్డిలు మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు వ్యూహాత్మకంగా పనులు చేయాలని సూచించారు. ప్రచారంలో తమ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు కార్యకర్తలు వెన్నంటి ఉండి వారి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల నియమాలే మార్గదర్శకం

### ఉల్లంఘనలకు కఠిన చర్యలు తప్పవు

### కమిషనర్ అశోక్ రెడ్డి



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో కమిషనర్ ఎ.అశోక్ రెడ్డి సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిష్పాక్షికంగా సాగేందుకు ప్రతి అభ్యర్థి సహకరించాలని కోరారు. ప్రచార సమయంలో కోడ్ ఆఫ్ కండక్ట్‌ను తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం అవసరమైన ఎలక్షన్ మెటీరియల్‌ను కూడా అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ రిటర్నింగ్ అధికారులు, ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లు పాల్గొన్నారు.



## 12వ వార్డులో బిఆర్ఎస్ ప్రచార జోరు

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణ కేంద్రంలోని పన్నెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా రమణా రెడ్డికి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి విశేషా ఆదరణ లభిస్తుంది. ప్రచారంలో భాగంగా మంగళవారం ఆమె 12వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వినూత్నంగా లాండ్రి షాప్‌లో బట్టలు ఐరన్ చేస్తున్న రజక సోదరులను కలిసి ఓటును అభ్యర్థించి ఐరన్ చేస్తున్న రజక సోదరులు పడుతున్న కష్ట నష్టాలను బాధలను అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ హయాంలో రజకులకు ఉచిత కరెంటుతో పాటుగా ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో వార్డులో 1.20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. 12వ వార్డ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హయాంలో ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. రెడ్డి గూడెం, బీసీ కాలనీ, క్రాంతి నగర్, సిల్క్ నగర్ మార్కండేయ నగర్‌తో పాటుగా ఆలేరు పట్టణంలోని ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, పుట్ట మల్లేశం, బింగి నరసింహులు, పున్నా రెడ్డితో పాటుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో ఖాతా తెరిచిన కాంగ్రెస్.. బిఆర్ఎస్‌కు షాక్

### మూడవ వార్డు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11న జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవడం జరిగింది. నామినేషన్ ఉపసంహరణ ముగిసిన కొద్ది క్షణాల్లోనే హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు కాంగ్రెస్‌పార్టీ ఏకగ్రీవంగా చేసుకోవడంతో బిఆర్ఎస్‌కు ఊహించని షాక్ తగిలింది. మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పట్టణంలోని మూడవ వార్డులో ఏకగ్రీవ ఫలితం ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది. బలమైన క్యాడర్, అభ్యర్థి బరిలో ఉన్నప్పటికీ అక్కడ బిఆర్ఎస్ పార్టీకి పరాభవం ఎదురైంది. ప్రత్యర్థి అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గెలుపుపై ధీమాతో ఉన్న కారు పార్టీ శ్రేణులతో ఈ పరిణామం కోలుకోలేని దెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్న తరుణంలో మూడో వార్డులో జరిగిన ఈ అనూహ్య మార్పు మిగిలిన వార్డులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సిందే. ఈ పరిణామంతో హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అధికార కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా



**ప్రజాపక్షం/చింతపల్లి :** రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాచారం శివ వాత్సల్య తెలిపారు. మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడిని నివారించడానికి సొంత ఖర్చులతో బోరు మోటారుతోపాటు, వాటర్ ఫిల్టర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తానన్నారు. తాను జన్మించిన గ్రామాభివృద్ధే ధ్యేయంగా పార్టీలకతీతంగా పని చేస్తానని, రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, యువకులకు, గ్రామ ప్రజలకు వివిధ రూపాలలో తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గ్రామంతో పాటు మండల పరిధిలో కూడా త్వరలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తరిస్తామన్నారు. ఇప్పటికే వివిధ కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

# మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం/నాంపల్లి:** సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా నెమిల్ల గూడెం గ్రామ సర్పంచ్ ఏరెడ్ల నారాయణరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం తోటి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ,ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు,అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ ల,సమస్యల పట్ల,సర్పంచ్ ల,గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## వేణుగోపాల స్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/నాంపల్లి :** పట్టణ కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బంతిపూలతో ముస్తాబు చేసిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని తాడుతో లాగారు.అంతకుముందు పూజారుల వేద మంత్రోచ్చారణలతో యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు.భక్తులు కట్న కానుకలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. నాంపల్లి ఎస్సై లింగారెడ్డి సమక్షంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## సమరానికి సై... అభ్యర్థులను ప్రకటించిన పార్టీలు...!



**ప్రజాపక్షం/హాలియా :** నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. వెంటనే ఆయా పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించి బిఫాములు అందజేశారు.హాలియాలో మొత్తం 12 వార్డులు ఉండగా అందులో 10 వ వార్డు అభ్యర్థి పిల్లి చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నికకావడంతో మిగిలిన 11 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.మొత్తం 11 వార్డుకు 40 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు బి ఫారంలు అందజేసిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి. వార్డుల వారిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బరిలో నిలిచే వారి వివరాలు ఇలా ఉన్నాయి. హాలియా మున్సిపాలిటీ లోని ఒకటో వార్డుకి గౌని రాజా రమేష్ యాదవ్, రెండవ వార్డ్ కి నకిరేకంటి సైదులు,మూడో వార్డు అభ్యర్థిగా కుందూరు వెంకటరెడ్డి, నాలుగో వార్డు మంద విజయలక్ష్మి, ఐదో వార్డ్ చిట్టిపోలు శ్రీదేవి, ఆరో వార్డు బొంగరాల యేసు రాజు, ఏడవ వార్డు చింతల చంద్రారెడ్డి, ఎనిమిదవ వార్డు షావన్ జన్ బిన్, తొమ్మిదవ వార్డు చెరుపల్లి ముత్యాలు, పదవ వార్డు పిల్లి చంద్రకళ, పదకొండవ వార్డు దేపావత్ ప్రసాద్ నాయక్,పన్నెండవ వార్డు ఎడవల్లి మేరి లకు బీఫాములు అందజేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత

ఎంఎల్ఎ బాలునాయక్




**ప్రజాపక్షం/దేవరకొండ :** రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ఎంఎల్ఎ ని వాసంలో కాంగ్రెస్ బలపరిచిన 20 వార్డులకు 20 మంది అభ్యర్థులకు పారటీ బీఫారాలను నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్న కైలాష్ నేతతో కలిసి ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ దృష్టికోణంతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**వార్డుల వారిగా అభ్యర్థులు...**

1. పొన్నబోయిన భూదేవి, 2. అంకూరి శివప్రసాద్, 3. అంకూరి సుమలత, 4. మహ్మద్ రయిస్, 5. గోవింద పద్మ, 6. యూనుస్, 7. హన్మంతు సాయి చంద్రగౌడ్, 8. కేతావత్ అజయ్, 9. నల్లగాసు మంగ, 10. గుద్దేటి మాధవి, 11. షేక్ నవీద్, 12. బిజిలి అంకులమ్మ, 13. పులిజాల చందన, 14. గాజుల సావిత్రి, 15. జువేరియా తబస్సుం, 16. మూడావత్ జయప్రకాష్, 17. ఏకుల కరుణాకర్, 18. ఉప్పల శ్రీనివాస్, 20 పున్న శైలజ (చైర్ పర్సన్ అభ్యర్థి) ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఎన్నికలలో విజయం సాధించాలి

ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ కార్పొరేట్ బిఆర్ఎస్ అభ్యర్థులందరూ ప్రజలతో మమేకమై మున్సిపల్ కార్పొరేట్ ఎన్నికలలో విజయం సాధించాలని ఎమ్మెల్సీ మంకెన కోటి రెడ్డి,నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిలు ఆకాంక్షించారు. మంగళవారం పట్టణంలోని కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్, బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాంలు అందజేశారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 48 డివిజన్లకు గాను ఒక డివిజన్ సిపిఎంకి పోను మిగతా 47 డివిజన్లలో యువకులకు కొత్తవారికి పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి అధిక ప్రాధాన్యమివ్వడం. జరిగిందని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్,నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్,మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి,అభిమన్యు శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,సింగం రామ్మోహన్ లతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఫాం ఇచ్చి మోసం చేశారని ఆందోళన



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మున్సిపాలిటీ 48వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు తనకు బిఫాం ఇవ్వడంతోపాటు మరొకరికి సైతం చివరి సమయంలో బీఫాం ఇచ్చి తనను మోసం చేశారని పందిరి అనిత మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి తనకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తారని ఆశించి తన వార్డు సభ్యులతో ప్రచారం చేపట్టానన్నారు. అనుకున్నట్లుగానే తనకు కాంగ్రెస్ పార్టీ నుంచి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఫాం పార్టీ ఇవ్వగా నామినేషన్ వేశానన్నారు. నామినేషన్ ఉపసంహరణ సమయం మూడు గంటలు దాటిన తరువాత 3.15గంటలకు మరొకరితో డూప్లికేట్ బిఫాంతో మున్సిపల్ కార్యాలయంలోకి పంపించినట్లు తెలిపారు. అప్పటికప్పుడు డూప్లికేట్ బిఫాంతో తనకు కాకుండా మరొకరికి బిఫాం ఇవ్వడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ తనకు న్యాయం చేయాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడంతో పోలీసులు ఆమెను బయటకు తీసుకెళ్లారు.

# కాంగ్రెస్ వెంటే చిట్యాల ఓటర్లు: ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్న ఆశాభావాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కుక్కల లతకు మద్దతుగా విస్తృత స్థాయి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లుగా ప్రజలు అభిప్రాయపడుతున్నారని అన్నారు. పట్టణంలోని 11 వార్డులలో కాంగ్రెస్ , 1 వార్డులో మిత్రపక్షమైన సిపిఎం అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

**అభ్యర్థులకు బి ఫాంల అందజేత:** ప్రచారం అనంతరం కాంగ్రెస్ అభ్యర్థులకు బి ఫాంలను వీరేశం అందజేశారు. అంతకు ముందు కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, ఆలయ కమిటి చైర్మన్ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు పందిరి శ్రీనివాసులు, కాటం వెంకటేశం, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో మొదటి ఏకగ్రీవం...!

**ప్రజాపక్షం/హాలియా :** హాలియా మున్సిపాలిటీలోని పదో వార్డు నుంచి పిల్లి చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం.పదో వార్డు బీసీ మహిళ రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి పిల్లి చంద్రకళ,బీఆర్ఎస్ పార్టీ నుంచి కేశ బోయిన సీతమ్మ,బిజెపి నుంచి బొడ్డుపల్లి ధనలక్ష్మిలు నామినేషన్లు దాఖలు చేశారు.పోటీ అనివార్యమే అని భావించిన అందరికీ ఆశ్చర్యకరంగా పోటీ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి సీతమ్మ,బిజెపి నుంచి ధనలక్ష్మిలు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ఉన్న ఒక నామినేషన్ అయినటువంటి పిల్లి చంద్రకళ మాత్రమే ఉండడంతో ఆమెనును ఏకగ్రీవంగా ప్రకటించారు. దీంతో 12 వార్డులు ఉన్న హాలియాలో పదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి పిల్లి చంద్రకళ ఏకగ్రీవం కావడం పట్ల ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి వారికి అభినందనలు తెలిపారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికలపై అవగాహన



**ప్రజాపక్షం/హాలియా :** హాలియా మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో మంగళవారం రాత్రి జంగాల కాలనీలో గల ప్రజలకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై బండి సాయి ప్రశాంత్ నిర్వహించారు. గత రెండు రోజులుగా జంగాల కాలనీలో చోటు చేసుకున్న సమస్యలపై స్పందించిన ఎస్సై సాయి ప్రశాంత్ ఇక్కడ ఎన్నికల నిర్వహణ, న్యాయవరమైన ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని వారికి వివరించారు. ఎన్నికల సమయంలో చిన్న చిన్న ఆవేశాలకు గురై ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా అందరు సహకరించాలని నాలుగో వార్డు ప్రజలకు వివరించారు. ఏ చిన్న సమస్య తలెత్తిన ఈ ప్రాంత ప్రజలు పోలీసు దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు న్యాయబద్ధంగా జరుగుతాయని ఎవరు దానిని వ్యతిరేకించి సమస్యలు సృష్టించవద్దని సూచించారు.

# చండూరు మున్సిపాలిటీలో రణరంగంలో ఉన్న అభ్యర్థులు వివరాలు

**ప్రజాపక్షం/చండూరు :** ఈ నెల 11న జరుగనున్న చండూరు మున్సిపాలిటీ ఎన్నికల రణరంగంలో ఉన్న వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల వివరాలను మంగళవారం సహాయ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం ప్రకటించారు. చండూరు మున్సిపాలిటీలో ఉన్న మొత్తం 10 వార్డులకు 36మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. 1 వార్డు నుండి 5మంది , 2వార్డు నుండి 5మంది, 3వార్డు నుండి 4మంది , 4వ వార్డు నుండి 4మంది, 5వ వార్డు నుండి 3మంది, 6వార్డు నుండి ఇద్దరు, 7వార్డు నుండి 3మంది, 8వ వార్డు నుండి 4మంది, 9 వార్డు నుండి 3మంది, 10వ వార్డు నుండి 3మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నారని తెలిపారు.

# బిజెపి నుంచి ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో

**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీ ఎ న్నికల్లో బిజెపి నుంచి ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో వార్డుల వారిగా ఒకటో వార్డు బైరు వాదగిరి, రెండవ వార్డ్ పిట్టల పార్వతమ్మ, మూడో వార్డు చిట్టిమల శ్రీను, నాలుగో వా ర్డ్ గీత, ఐదవ వార్డు గవ్వ స్వాతి, ఆరవ వార్డు సంద్యాల ప్రవీణ్, ఏడవ వార్డు చెన్ను మంగమ్మ, 8 వ వార్డు రాంబాబులు బరిలో నిలిచారు. పదో వా ర్డు అభ్యర్థిని ప్రకటించినప్పటికీ ఆమె ముందుగానే నామినేషన్ను ఉపసంహరించుకోవడంతో ప్రస్తుతం బిజెపి నుంచి 8మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

